# యేసు యొక్క చివరి మాటలు: ప్రకటన గ్రంథము - కార్యక్రమం 1

**అనౌన్సర్a:** క్రైస్తవుల్లో దాదాపు సగంమంది యేసు క్రీస్తు తమ జీవితకాలంలోనే తిరిగి వస్తాడని నమ్ముతున్నారు. ప్రకటన గ్రంథంలో యేసు, క్రైస్తవ సంఘానికి భవిష్యత్తును గురించి చెప్పిన మాటలు వ్రాయబడినాయి. శ్రమల కాలంలో భూమిపైన జరిగే భయంకర సంఘటనలను, అంత్యక్రీస్తుకు, పాపులకు కలుగాబోయే సంఘటనలను గురించి హెచ్చరిస్తున్నాడు. హర్మగిద్దోను యుద్ధంలోను, రెండవ రాకడలోను, వెయ్యేండ్ల పరిపాలన కాలంలోను, అంత్యతీర్పులోను ఏమౌతుందో చెబుతూ నిత్య భవిష్యత్తులో ప్రజల కేంజరుగుతుందో వివరించాడు. ఈ ధారావహికలో, ప్రకటన గ్రంథంలోని సందేశాన్ని అర్థం చేసుకోడానికి సహాయకరంగా, ప్రకటనలోని ఒక్కొక్క అధ్యాయాన్ని మనం లోతుగా పరిశీలించబోతున్నాము.

మన అతిథులు డా. ఎడ్ హిండ్సన్, లిబర్టీ యూనివర్సిటీ యొక్క స్కూల్ ఆఫ్ రిలీజియన్స్ కు డీన్. మత విషయాలలో అనుభవమున్న ప్రోఫసర్. నలబైకి మించిన పుస్తకాల్ని వ్రాసాడు.

డా. మార్క్ హిట్చ్ కాక్, డల్లాస్ థియోలాజికల్ సమినరీలో బైబిలు ప్రొఫెసరుగా పనిచేస్తున్నారు. బైబిలు ప్రవచనాల గురించి 30 పుస్తకాలను వ్రాసారు. ఫైత్ బైబిలు చర్చీలో సీనియరు పాస్టరుగా ఉన్నారు.

డా. రోన్ రోడేస్ కూడా డల్లాస్ సేమినరీలో ప్రొఫెసరుగా పనిచేస్తున్నారు. రేజనింగ్ ఫ్రం ద స్క్రిప్చర్స్ పరిచార్యలకు అధ్యక్షులుగా ఉన్నారు. ప్రవచనాలను గురించి 70 పుస్తకాలను వ్రాసారు. ఈ ప్రత్యేక జాన్ ఆంకర్ బర్గ్ షో లో మాతో యేకీభావించండి.

*****

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మా కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నాం. సంఘానికి యేసు చెప్పిన చివరి మాటల్ని మనం చర్చిస్తున్నాం. ఔనా? ఇది ముఖ్యాంశం. భవిష్యత్తులో జరుగుతున్న దాన్ని గురించి, జరగనున్న దాన్ని గురించి యేసు చెబుతున్నాడు. ప్రకటన గ్రంధాన్ని పూర్తిగా చర్చించగల ముగ్గురు ప్రసిద్ధ పండితులు మన మధ్యనున్నారు. డా. ఎడ్ హిడ్సన్, లిబర్టీ యోనివర్సిటీలోని డివినిటీ స్కూలులో డీన్. ఈయన మత శాకలో ప్రొఫెసరుగా పనిచేస్తున్నారు.

రెండవ వ్యక్తి డా. మార్క్ హిట్చ్ కాక్. డల్లాస్ థియోలాజికల్ సమినరీలో బైబిలు ఎక్స్పొజిసన్ శాకలో అసోసియేటు ప్రొఫెసరు.

డా. రోన్ రోడేస్, రీజనింగ్ ఫ్రం ద స్క్రిప్చర్స్ పరిచార్యలకు అధ్యక్షులుగా ఉన్నారు. అంతేకాక డల్లాస్ సెమినరీలోను అనేక ఇతర సెమినరీలలోనూ భోదిస్తున్నారు. కనుక వీరందరూ ప్రవచనాల్ని గురించి 140 పుస్తకాలు వ్రాసారనుకుంటున్నాను. అంటే చాలా సమయం వెచ్చించారు.

ప్రజలారా, నేటి మన ప్రసంగాంశం ప్రకటన గ్రంథంలోకి వెళ్లి పరిశీలిద్దాం ఎడ్ మొదట మీ వంతు. ఆ వివరాలను ఎవరిచ్చారు? ఇదెలా వ్రాయబడింది? ప్రకటన గ్రంథం మొదటి పేజీలో ఎవర్ని గురించి వ్రాయబడి ఉన్నదో వివరించండి.

**డా. ఎడ్ హిండ్సన్:** ఇది యేసు క్రీస్తు తన దాసుడైన యోహానుకు చూపిన ప్రత్యక్షత అని మొదటి వాక్యం తెలుపుతున్నది. కనుక యేసు దైవిక రచయిత అనీ, యోహాను మానవ రచయిత అనీ మొదట్లోనే గ్రహిస్తున్నాం. పునరుత్థానం తర్వాత అరవై ఐదేల్లకు ప్రభువు పత్మసు దీవిలో యోహానుకు భవిష్యత్తును గురించి తెలిపాడు. ఇతడు యేసుతో కలిసి మూడేళ్ళపాటు ఈ లోకంలో ప్రజలకు పరిచర్య చేస్తూ సంచరించాడు. చివరి బోజన బల్ల వద్ద యేసు భుజంపై అనుకున్న వాడు. యేసు సిలువ వద్దకు వచ్చిన ఏకైక శిష్యుడు. యేసుతో, యోహాను కంటే అధిక సన్నిహిత సంబంధం కలిగిన మరొక శిష్యుడు లేడు. ఐనను

సమాధిలోంచి లేచిన యేసు కనపడినప్పుడు, చచ్చిన వానివలె ఆయన పాదాల వద్ద పడినాడని బైబిలు చెబుతున్నది. మనం ఒక రోజున పరలోకం వెళ్లి యేసును చూస్తే, నేరుగా ఆయన వద్దకెళ్ళి 'హలో' అని చెప్పడం వీలుకాదని నాకు అనిపిస్తున్నది. యోహాన్, చచ్చిన వానివలె క్రీస్తు పాదాలపై పాడినప్పుడు, మరి మీ సంగతి, నా సంగతి ఏమిటి?

**ఆంకర్ బర్గ్:** ఔను. ఇది మంచి ప్రశ్న. దీన్ని కొంచం లోతుగా ఆలోచించండి. ప్రకాశిస్తున్న యేసును చూడగానే, యోహాను ఆయన పాదాలపై పడ్డాడు. ఐతే, యేసు అతడి బుజంపై చేయివేసి భయపడకుము, నీకు కొన్ని సంగతులను చెబుతున్నాననడం నాకు నచ్చింది. మార్క్, ప్రతీ క్రైస్తవుడు ప్రకటన గ్రంధాన్నెందుకు చదవాలో చెప్పండి. ఇక్కడ అద్భుతమైన సమాచారమున్నది. సంఘానికి యేసు చెప్పిన చివరి పలుకులు. ఈ లేఖనంలో ఒక అద్భుతమైన వాగ్ధనమున్నది. ప్రతీ క్రైస్తవుడు ప్రకటన గ్రంధాన్నెందుకు లోతుగా ధ్యానించాలో వివరించండి.

**డా. మార్క్ హిట్చ్ కాక్:** ఈ పుస్తకం భవిష్యత్తును గురించి తెలుపుతున్నది. అంతేకాక మరొక ప్రయోజనం కూడా ఉన్నదని ఈ వచనం తెలుపుతున్నది. ఎందుకంటే, ఈ ప్రవచన వాక్యములను చదువు వాడును, వాటిని విని, ఈ సంగతుల్ని గైకోనువాడును ధ్యాన్యులని మూడవ వచనంలోనే వ్రాయబడి ఉన్నది. బైబిల్లో ఇలాంటి అద్భుత వాగ్ధనమున్న పుస్తకం ఇదొక్కటే. అందుకే అనేకులు ప్రకటన గ్రంధాన్ని దీవెనల గ్రంథమని చెబుతున్నారు. ఈ ప్రవచన వాక్యాల్ని చదివిన వారికి, వీటిని విని ఈ సంగతులను గైకొను వారికి ధన్యత లభిస్తుందని వ్రాయబడి ఉన్నది. కనుక, ప్రకటన గ్రంధాన్ని గురించిన ఈ అధ్యయనంలో మాతో కలుసుకుంటున్న మీరందరు, దేవుని దీవెనలనందుకోడానికి సిద్ధపడండి.

**ఆంకర్ బర్గ్:** సరే. "యోహాను ఆసియలో ఉన్న యేడు సంఘములకు శుభమని చెప్పి వ్రాయునది. వర్తమాన భూతభవిష్య త్కాలములలో ఉన్నవానినుండియు, ఆయన సింహా సనము ఎదుటనున్న యేడు

ఆత్మలనుండియు, నమ్మకమైన సాక్షియు, మృతులలోనుండి ఆది సంభూతుడుగా లేచిన వాడును, భూపతులకు అధిపతియునైన యేసుక్రీస్తు నుండియు, కృపాసమాధానములు మీకు కలుగునుగాక." ఇక్కడ ఒక ప్రశ్న వస్తున్నది. త్రిత్వానికి సంబంధించిన ప్రశ్న దేవుడు ఒక్కడే, ఐతే ముగ్గురిలా ఉన్నాడు. ఐతే, సింహాసనం ఎదుటనున్న ఏడు ఆత్మల సంగతి మామూలు ప్రజలకు అర్థంకాదు. అది పరిశుద్ధాత్మ అని ఎలా గుర్తించాలి?

**హిట్చ్ కాక్:** దానికి ముందున్న వచనం "...వర్తమాన భూతభవిష్య త్కాలములలో ఉన్నవానినుండియు..." అన్నది. దాని తర్వాత యేసును గురించి వ్రాయబడింది. ఈ వాక్యంలో తండ్రియగు దేవునికీ, యేసుకూ మధ్యన, ఏడు ఆత్మలను గురించి ప్రస్తావించబడింది. కనుక, ఏడు ఆత్మలు ఏవైనా, అవి త్రిత్వంలో భాగమై ఉండాలి. ఐతే, ఏడు ఆత్మలనగా, ఏడు పరిశుద్ధాత్మలున్నాయని తలంచకూడదు. ఏడు అనే సంఖ్య ప్రకటనలో 54 సార్లు వాడబడింది. పరిపూర్ణం, లేక సంపూర్ణమైన దాన్ని గురించి ఇది తెలుపుతున్నది. కనుక ఇది ఇక్కడ పరిపూర్ణత గురించి, పరిశుద్ధాత్ముని శక్తిని గురించి తెలుపుతున్నది. ఒక వేల యెషయా 11:1-2 లో ఉన్న పరిశుద్ధాత్ముని ఏడంచుల పరిచర్యను ఇది సూచిస్తున్నదేమో.

**ఆంకర్ బర్గ్:** సంఘములు ప్రకటన గ్రంథంలో వినిన సంగతులను గురించి, ఏడు సంఘాలకు ఇచ్చిన సందేశాన్ని గురించి చర్చించక ముందు, యేసును గురించిన వివరణ ఇవ్వండి రోన్. ఇది చాలా ముఖ్యం. యేసు లోకానికెందుకు వచ్చాడు. ఆయన బిరుదులేమిటి? మహిమ శరీరంతో ఎలా కనిపిస్తాడు?

**డా. రోన్ రోడేస్:** ఒకటవ అధ్యాయంలో దీనికి సంభందించిన అద్భుతమైన వచనమున్నది. అల్ఫాయు, ఓమెగయూ నేనేనని యేసు చెప్పాడు. ఇవి గ్రీకు పదజాలంలో మొదటి, చివరి అక్షరాలు. దేవుని గురించి చెప్పబడిన పేర్లు ఆయనను వివరిస్తున్నాయని గ్రహించండి. ఇవి దేవుని గురించి కొన్ని సంగతుల్ని

చెబుతున్నాయి. పాత నిబంధనలో దేవుడు పలుమార్లు ఆల్ఫా, ఓమెగా అనబడుతున్నాడు. ఉదాహరణకు యెషయా 44, 48. ఐతే, ఈ వచనం యేసును ఆల్ఫా, ఓమెగా అంటున్నది. అనగా ఆయన దేవుడని అర్థం. ఆయన నిత్యుడు, సర్వశక్తిమంతుడు. శ్రేష్టుడు ప్రకటన గ్రంథంలో మొత్తంలో ఈ సత్యాలు అనేక చోట్ల వ్రాయబడి ఉన్నాయనే సంగతిని మనం ముఖ్యంగా తెలుసుకోవాల్సి ఉన్నది. ఎందుకంటే మహా శ్రమకాలంలో క్రీస్తు సర్వశక్తిమంతుడనే సంగతిని ఆయన తెలియ చేస్తున్నాడు.

**అంకర్ బర్గ్:** "మనలను ప్రేమించుచు తన రక్తమువలన మన పాపములనుండి మనలను విడిపించినవానికి మహిమయు ప్రభావమును యుగయుగములు కలుగునుగాక, ఆమేన్. ఆయన మనలను తన తండ్రియగు దేవునికి ఒక రాజ్యముగాను యాజకులనుగాను జేసెను." అనే వాక్యం నాకు ఎంతగానో నచ్చింది. విశ్వసించిన వారందరు యాజకులు, క్రైస్తవులమైన మనందరిని, యాజకులుగా వాడుకోవాలని దేవుడాశిస్తున్నాడు.

**రోడేస్:** ఇది అద్భుతమైన సంగతి ఎందుకంటే ఈ దేవుడు నిత్యుడగు దేవుడు, మనలని అత్యధికంగా ప్రేమించి నిత్యత్వంలోనుండి వెలుపలికి వచ్చి మన కోసం సిలువపై మరనించేందుకు మానవరూపం ధరించాడు. ఇంతకుమించిన ప్రేమ మరొకటి లేదు. కనుక, మానవాళిని రక్షించడంలో దేవుని ఉద్దేశం ప్రకటన గ్రంథం ప్రారంభంలోనే మనకు తెలియచేయబడుతున్నది.

**అంకర్ బర్గ్:** నిజమే మార్క్. మీరు చెప్పండి మేఘాలలో వచ్చు యేసును అందరు చూస్తారని యోహాను చెప్పాడు. యేసును పొడిచిన వారునూ చూస్తారు. అందరు ఆయన్ని చూసి రొమ్ముకొట్టుకుందురని చెప్పాడు. ఇది సంఘం పైకెత్తబడడాన్నికాక, రెండవ రాకడను తెలుపుతున్నదని ఎలా గుర్తించడం?

**హిట్చ్ కాక్:** చూడండి, సంఘంపైకెత్తబడినప్పుడు, యేసు క్రీస్తు ఈ లోకానికి రెండవ రాకడలో రావడం జరగదు. మొదటి థెస్సలొనిక మొదటి అధ్యాయం క్రీస్తునందుండి మ్రుతులైనవారు మొదట లేతురని చెబుతున్నది. విశ్వసించినవారు నూతన శరీరాలతో పైకి లేపబడతారు. ఆ మీదట సజీవులమై నిలిచి యుండు మనము ప్రభువును కలిసేందుకు కొనిపోబడతాము. ఒక్క క్షణంలో కనురెప్పపాటున... సంఘం పైకెత్తబడుతుందని మొదటి కొరింథీ 15 చెబుతున్నది. ప్రతీ నేత్రము ఆయనను చూచునని ప్రకటన గ్రంథం చెబుతున్నది. కనుక, ఇవి వేర్వేరు సంఘటనలు. సంఘం పైకెత్తబడినప్పుడు విశ్వాసులు మాత్రమే యేసును ఎదుర్కొనేందుకు కొనిపోబడతారు. ఈ సంఘటనను ప్రపంచం మొత్తం చూసేందుకు వీలులేదు. నిమిషంలో కనురెప్పపాటున ఇది జరిగిపోతుంది. భూమండలంపై నున్న వారందరు రెండవ రాకడలో వచ్చిన యేసును చూడగలరు. సంఘంపైకెత్తబడేందుకు, యేసు రెండవ రాకడకు మధ్య కొంత కాల వ్యవధి ఉన్నదనేందుకు ఇదొక కారణము.

**రోడేస్:** చూడండి, సంఘం ఏక్షణంలోనైనా తప్పక పైకెత్తబడుతుందనే సంగతిని ఇది సూచిస్తున్నది. దీనికి ముందు నెరవేర్చబడవలసిన ప్రవచనం ఒక్కటి కూడా లేదు. ఐతే రెండవ రాకడకు ముందు ఏడు సంవత్సరాల సూచనల్ని మనం చూడగలం. ఈ సూచనలన్నీ ప్రకటన గ్రంథంలో వ్రాయబడి ఉన్నాయి.

**ఆంకర్ బర్గ్:** వాటిని పరిశీలించబోతున్నాం. మార్క్ మీకొక ముఖ్యమైన ప్రశ్న. యోహాను, పత్మాసు దీవిలో ఎందుకున్నాడు, ఎప్పుడు ఉన్నాడు?

**హిట్చ్ కాక్:** ఆ కాలపు క్రైస్తవ సంఘాలను క్రీస్తు బోధతో ప్రభావితం చేస్తున్న యోహానును దూరంగా తరిమివేసేందుకు రోమను చక్రవర్తి డొమీసియను, అతనిని పత్మాసు దీవికి బహిష్కరించాడు. 90 దశకంలో అతడు బహిష్కరింపబడ్డాడు. సంఘ చరిత్రలో ఈ సంగతుల్ని తెలుసుకోగలం. యోహాను మరణించిన 50-60 ఏళ్ళ తర్వాత మొదటి శతాబ్దంలో జీవించిన చరిత్రకారుడు యిరేనియసు రచనల వలన మనకీ సంగతి

తెలిసింది. యేసు సువార్తను ప్రకటించినందు వలన యోహాను, రోమను చక్రవర్తి డొమీసనుచేత పత్మాసు దీవికి బహిష్కరించబడ్డాడని యిరేనియసు వ్రాసాడు. పేతురు పౌలుల వలెనే అతడు రోమనులచే హింసించబడినాడని వారిద్దరూ హతసాక్షులయ్యారు గాని, యోహానును ఆ దీవికి బహిష్కరించారు. యేసును గురించి సాక్ష్యమిచ్చినందు వలన పత్మాసులో ఉన్నానని యోహాను వ్రాస్తున్నాడు.

**ఆంకర్ బర్గ్:** మీరు చెప్పిన సంగతిని ఎందరు ఆది సంఘపెద్దలు తమ గ్రంథాలలో వ్రాసారు?

**హిట్చ్ కాక్:** ఓహ్, చాలా మంది వ్రాసారు. డొమీసను చక్రవర్తి పాలనలో యోహాను, పత్మాసు దీవికి బహిష్కరించబడ్డాడని పలువురు ప్రజలు వ్రాసారు. డొమీసను క్రీ. శ. 81 నుండి క్రీ. శ. 96 వరకు పాలించాడు. తన పాలన చివరిలో బహిష్కరణ జరిగినందున యోహాను క్రీ. శ. 95 లో పత్మాసులో దీన్ని వ్రాసాడని చెప్పగలం.

**హిండ్సన్:** దీనిలోని ముఖ్యత్వమేమిటనగా, బహిష్కరణ అప్పుడు జరిగినట్లయితే, గ్రంథం యెరూషలేము కూల్చివేత తరువాత వ్రాయబడి యుండాలి. కొందరు సూచిస్తున్నట్లు, ప్రకటన నీరో కాలంలో వ్రాయబడలేదు. ఇది మొదటి శతాబ్దం చివరిలో వ్రాయబడింది. యేసు, శిష్యులలో చివరిగా మిగిలిన వాడు యోహాను, భవిష్యత్తులో జరిగే సంగతుల్ని యేసు అతడికి తెలిపాడు.

**ఆంకర్ బర్గ్:** ఎడ్ యేసు దీన్ని వ్రాయమని యోహానుకు చెప్పిన కారణమేమిటి? ఆయనేం చెప్పాడు? ప్రకటన గ్రంథాన్ని వ్రాయమని యేసు క్రీస్తు అతడికి ఎందుకు చెప్పాడు?

**హిండ్సన్:** మునుపున్న వాటిని, ప్రస్తుతమున్న వాటిని, భవిష్యత్తులో జరిగే వాటిని గురించి వ్రాయమని చెప్పాడు.

**ఆంకర్ బర్గ్:** ఆ మూడు అంశాలేమిటి?

**హిండ్సన్:** ఇవి మూడు రకాల వర్గాలు: గతం, వర్తమానం, ఆ తర్వాత భవిష్యత్తు. నేను చరిత్ర అంతటికినీ ప్రభువును వర్తమానానికి ప్రభువును. భవిష్యత్తుకు ప్రభువునని చెబుతున్నాడు. గ్రంథంలోని వాక్యక్రమాలలో ఇది ఒకటి. దీన్నిండా ఇలాంటి క్రమాలున్నాయి. దీవెనల వాక్య భాగం మూడు సంగతుల్ని చెబుతున్నది. వర్తమాన, భూత, భవిష్యత్తు కాలంలో ఉన్నవాడు. మూడు సంగతులు 'మరియు' అనే పదం 1,200 సార్లు వాడబడింది చిన్న గ్రీకు పదం 'కాయ్' ఈ గ్రంథాన్ని ఒకటిగా కలిపి ఉంచుతున్న 'కాయ్ మీటర్' విధానం, ఇది గుండ్రంగా తిరిగే ప్రవచనం కాదని చెబుతున్నది. ఇది ఒక సంఘటన నుండి మరొక సంఘటనకు సాగిపోతున్నది. ఇది జరిగింది, తర్వాత ఇది జరిగింది. దీన్ని చదివితే ఏదో జరగబోతున్నదని తెలుస్తుంది. ఏదో అద్భుతం భవిష్యత్తులో రాబోతున్నది. అనగా, యేసు

**ఆంకర్ బర్గ్:** ఔను, రోన్ మొదటి అధ్యాయంలో సాధారణ ప్రజలు దీనిని చదివి దేవుడెవరిని మాట్లాడుకుంటుండగా, వారు ఒక నిమిషం ఆగి, దేవుడు, యేసు, పరిశుద్ధాత్మల గురించి ఏంచెప్పబడినదని ఆలోచించాలి. ఎందుకంటే, సర్వోన్నత దేవుడు ఇక్కడ రాజ్యమేలుతుండగా ఇది విశ్వాసంలో వారికి ప్రోత్సాహాన్నివ్వాలి. మీరింకా ఏం చేస్తారు?

**రోడేస్:** ఇది భవిష్యత్తును గురించి మనకు ఆత్మ విశ్వాసాన్ని కలిగిస్తున్నది. ప్రకటన గ్రంథం వ్రాయబడడానికి ఒక కారణం, ఏడు సంఘాలలో హింసించబడుతున్న విశ్వాసులకు సహాయపడటం. మనమెలా జయిస్తామో చివరి అధ్యాయంలో తెలుసుకున్నప్పుడు నా స్నేహితుడు డా. మార్టిన్ చెప్పినట్లు, వర్తమానంతో వ్యవహరించే శక్తినీ పొందుతాం.

**ఆంకర్ బర్గ్:** ఔను. సరే. ఏడు సంఘాలకు వ్రాయమని యేసు యోహానుకు చెప్పాడు. ఏడు సంఘాలనగా ఏమిటి? ఎందుకు యేసు వ్రాయమన్నాడు? విరామం తర్వాత వచ్చిదాన్ని గురించి మాట్లాడుకుందాం. చూస్తూనే ఉండండి.

*****

**ఆంకర్ బర్గ్:** మంచిది, మేము మళ్ళీ వచ్చాం. మేము డా. హిడ్సన్ తో మాట్లాడుతున్నాం. డా. మార్క్ హిట్చ్ కాక్ తో డా. రోడేస్ తో మాట్లాడుతున్నాం. దేవుడెందుకు ప్రకటన గ్రందాన్నిచ్చాడనే అంశాన్ని చర్చిస్తున్నాం. మనం మొదటి అధ్యాయంలో ఉన్నాం యేసు పత్మాసు దీవిలో యోహానుకు ప్రత్యేక్షమై కొన్ని సంగతులను చెబుతున్నాడు మొదటి పనిగా ఏడు సంఘాలకు కొంత సమాచారాన్ని వ్రాసి తెలియచేయమన్నాడు. ఎడ్ అక్కడ నుంచి చెప్పండి ఏడు సంఘాలనగా ఎవరు?

**హిండ్సన్:** ఆసియా మైనరులో, రోమను ప్రధాన రహదారి ద్వారా కలుపబడుతున్న ఏడు సంఘాలు అక్షరాలా ఉన్నాయి. అవన్నీ, మొదటి శతాబ్దంలో నిజంగానే ఉండేవి. సంఘాలకు ప్రతీకలుగా ఉన్న దీప స్తంభాల మధ్య సంఘానికి ప్రభువు యేసు ప్రత్యేకశమై వాటితో అధికారంతో మాట్లాడుతున్నాడు. వారి మంచి పనులను బట్టి మెచ్చుకుంటూ అలాగే కొనసాగిపోమ్మని ప్రోత్సహిస్తున్నాడు. వారు చేసిన తప్పులనన్నిటినీ సరిదిద్దుకుని పశ్చాత్తాపపడి మారాలని హెచ్చరిస్తున్నాడు.

ఏడు సంఘాలు. ఎఫెసు. అన్నిటిలో ప్రధాన సంఘం కావచ్చు. ఆసియా మైనరులో పెద్ద నగరం. ఈ సంఘంలో అపోస్తులుడు పౌలు, యోహాను, తిమోతీలు పరిచర్య చేశారు. ఎఫెసులో జరిగినంత పరిచర్య మరే ఇతర సంఘాలలోను జరగలేదు. ఐనను మొదట నీకుండిన ప్రేమను, అనగా, ప్రభువుపై నీ ప్రేమను విడిచి ఇతర విషయాలపై ఆసక్తి చూపుతున్నావు. నీ మీద ఆ తప్పును మోపుతున్నానని చెప్పాడు.

తర్వాత ఆయన ముందుకు వెళ్లి స్ముర్ణలోని సంఘానికి ఇలా చెప్పాడు. మరణం దాకా నమ్మకంగా ఉండమన్నాడు.

తర్వాత పెర్గము సంఘం రాజకీయ ముఖ్యత్వం కలిగినది. ఆసియా మైనరులో రోమను సైన్యం అధికంగా ఉన్న ప్రాంతంలో పెర్గము సంఘమున్నందున, క్రైస్తవులు ప్రభుత్వాధికారులతో రాజీ పడే పరిస్థితులు ఏర్పడుతుండేవి.

ఆ తర్వాత బాగా సంపన్నమైన సంఘం, తుయతైరకు వ్రాస్తున్నాడు. ఏడు నగరాల్లో ఇది చిన్నది. ఐతే అన్నిటికంటే ఇది పెద్ద లేఖ, వారికి అనేక సమస్యలున్నాయి. ఐశ్వర్యం వారిని క్రీస్తు వద్దనుండి దోరంగా తీసుకువెళ్ళిపోయింది.

తర్వాత, బలహీనమైన సార్దీసు సంఘం. నీవు మరణించినట్లున్నావు. పైకిలే, నీ దీపం రెపరెపలాడుతూ ఆరిపోయేలాగుంది.

తర్వాత, పట్టుదలతో నిలచిన ఫిలదెల్ఫియ సంఘం "నీ శక్తి చాలా తక్కువగా ఉన్నది. నీ ఎదుట తలుపు తీసితిని నీవు వాక్యంలో నిలిచి ఉన్నందున, సదవకాశమనే తెరిచిన తలుపును నేను నీ ముందుంచుతున్నాను".

చివరి సంఘం, లవొదికయ. నీవు చల్లగాను, వెచ్చగాను లేవు. నులువేచ్చగా ఉన్నావు. చెడిపోయిన సంఘం మారకుంటే నిన్ను నా నోటిలోనుంచి ఉమ్మివేస్తాను. చివరిగా, ఆయన తలుపు వద్ద నిలుచుని తట్టుచూ, ప్రభువును వేలుపలనే ఉంచి తలుపు మూయవద్దని చెబుతున్నాడు.

చూడండి, జాన్, వీటిల్లో ఒక్కొక్క పత్రిక ప్రత్యేక అవసరతలున్న ఒక్కొక్క సంఘానికి వేర్వేరుగా వ్రాయబడిందని, అదే సమయములో అన్ని పత్రికలు సంఘములో ఆత్మ చెప్పుచున్న మాట చెవిగలవాడు వినును గాక అనే వాక్యంతో ముగుస్తున్నాయి. సంఘాలకు ఈ పత్రికలు ఇస్తున్న సూచనలు, సూత్రాలు అన్ని కాలాలకు కచ్చితంగా వర్తిస్తాయి.

**ఆంకర్ బర్గ్:** రోన్, మామూలు ప్రజలు అనేకులు, ప్రకటన గ్రంథంలోని చిహ్నాలను చూసి, అవేమి చెబుతున్నవో మాకు తెలియదంటున్నారు. ఇక్కడ, ఏడు నక్షత్రాలను గురించి, ఏడు దీప స్తంభాల్ని గురించి వాక్యం చెబుతున్నపుడు, అవేమిటో మీరు ఊహించాల్సిన అవసరం లేదు తర్వాత, మీరు ప్రకటన 1:20 ని చదివితే, ఆ చిహ్నాల మర్మం బైబిలులో వ్రాయబడి ఉన్నది దాన్ని వివరించండి.

**రోడేస్:** ఔను. నిజమే. ప్రకటన గ్రంథం మిమ్మల్ని భయపెట్టకుండా ఉండేందుకు ఇది ఒక కారణము. చిహ్నం ఏమిటని చెప్పిన తర్వాత దాన్ని మర్మాన్ని కూడా బైబిలు చెబుతున్నది. ఉదాహరణకు, ఏడు సువర్ణ దీపస్తంభములు. దీన్ని చదివి దీపస్తంభాలేమిటని మీరడగవచ్చు. కొంచం ముందుకు వెళ్తే, అవి ఏడు సంఘాలని వ్రాయబడి ఉన్నది. తర్వాత ఏడు నక్షత్రాల గురించి చదువుతాం. ఆ తర్వాత అవి ఏడు సంఘాలకు దూతలని వ్రాయబడింది.

లేక, దూపార్చన గురించి చదువుతాం. దూపార్చన దేవుని బిడ్డల ప్రార్థనలను సూచిస్తున్నదని ఉన్నది. కనుక, ప్రకటన గ్రంథంలోని అనేక చిహ్నాలు మనకు ఆయా సందర్భాలకు అనుగుణ్యంగా నిర్వచించబడినాయి, దీన్ని బట్టి వాక్యాన్ని సులభంగా అర్థం చేసుకోగలం.

**ఆంకర్ బర్గ్:** ఔను మార్క్. మీరొక పాస్టరుగా ఉన్నారు. ఈ సంఘాలన్నిటి మధ్యలో నేను నిల్చుని ఉన్నానని యేసు క్రీస్తు చెప్పడం నాకు ఎంతగానో ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. జరుగుతున్న సమస్తాన్ని యేసు చూస్తున్నాడు. తననేలా సేవిస్తున్నారో ఆయనకు తెలుసు. సంఘం గురించి ఆలోచిస్తే ఈ సంగతి భయాన్ని కలిగిస్తున్నది. మీరు మీ సంఘాన్ని దానిలో జరుగుతున్న పనులన్నిటి గురించి ఆలోచిస్తే, ఆయన దాని మధ్యలో అన్నిటినీ చూస్తున్నాడని గ్రహించండి.

ఎఫెసు సంఘం నాకెంతో నచ్చింది. సరే. దానిలోని రెండు సంగతులను లోతుగా గమనిద్దాం. ఆ సంఘాన్ని ఆ పాస్టరును గురించి ఆలోచించండి. యేసు చెబుతున్నాడు, నీ క్రియలను, కష్టాన్ని, సహనాన్ని

నేనెరుగుదును. నీవు దుష్టులను సహింపలేవని తెలుసు అపోస్తలులమని ఊరకే చెప్పుకొనువారిని పరీక్షించి వారు అబద్ధికులని కనుగొంటివి. సహనంతో నా నామం నిమిత్తం భారం భారించితివి. నాకోసం పరిచర్యలో నీవు అలయలేదని నేను ఎరుగుదును. ఆహా! ఇది నిజంగా అద్భుతమైన సంఘమని చెబుతున్నాను.

**హిట్చ్ కాక్:** నిజమే. ఇది ఫైవ్ స్టార్ చర్చి. అనగా, క్రొత్త నిబంధనలో ఇది చాలా ముఖ్యమైన సంఘం.

**ఆంకర్ బర్గ్:** ఐనను మొదట నీకుండిన ప్రేమను వదలితివి. నీపై ఆ తప్పును మోపాలి. పోగొట్టుకోడం కాదు. కావాలనే దానికి దూరంగా తొలగిపోయారు. దాన్ని వదిలేశారు. ఆ మొదటి ప్రేమ ఏమిటి?

**హిట్చ్ కాక్:** వారిలో ఉండిన మొదటి ప్రేమ యేసుపైన ఉండిన ప్రేమ చూడండి వారి పాపములకొరకు మరణించిన యేసు క్రీస్తును నమ్మి విశ్వసించి, వారు ఆయనవద్దకు రావాలి. ఐతే కాలం గడిచే కొద్ది, మనలో యేసుపై ఈ ప్రేమతగ్గే అవకాశమున్నది. ప్రజలు ప్రభువు పరిచర్యలో మునిగిపోయి, తీరిక లేకుండా పని చేస్తున్నారు. వారి సిద్ధాంతాలు సరిగ్గా ఉన్నాయి. సిదంతపరంగా, మీరు తుపాకి బేరెల్ లా స్థిరంగా ఉన్నప్పటికీ ఆత్మపరంగా చాలా క్రూరంగా ఉన్నారని ఒకరు చెప్పారు. ఆ ప్రజలు ఇలాగే ఉన్నారు. వారికి సరైన సిద్దాంత మున్నది. వారికి సరైన సంగతులు తెలుసు. ఐతే క్రీస్తుపైన మొదట ఉన్న ప్రేమలో నుండి వారు తొలిగిపోయారు. కనుక, ఇది, ఇతర సంగతులు మనలోకి వచ్చి క్రీస్తుపై నీ ప్రేమను తొలగించకూడదని గట్టిగా హెచ్చరిస్తున్నది.

**ఆంకర్ బర్గ్:** రోన్, ఎఫెసు సంఘానికి, ఇతర సంఘాలన్నిటికి, చెవిగలవాడు ఆత్మ విజేతలకు చెప్పుమాట వినును గాక అని వ్రాయబడింది. తర్వాత దీవెనల గురించి చెప్పబడింది. విజేత అనగా ఎవరు? క్రైస్తవుల్లో వీరు ప్రత్యేక శాఖవారా? లేక క్రైస్తవులందరూనా?

**రోడేస్:** క్రైస్తవుల్లో వీరొక ప్రత్యేక శాఖవారని పలువురు తలుస్తున్నారని అనుకుంటున్నాను. విజేతలకు తగినంత మంచితనం తమలో లేదని తలుస్తూ, క్రీస్తు రక్షణను పోగొట్టుకునే స్థితిలో ఉన్నామేమోనని ఆందోళన పడుతుంటారు. ఐతే జయించువాడనే మాటను బైబిలులో మనం చదువుతున్నాం గనుక, మనం ఆ మాటకు అర్థాన్ని బైబిలులో నుంచే తీసుకోవడం మంచిది కదా? మొదటి యోహాను 5:4-5. దేవుని మూలంగా పుట్టిన వారందరు లోకాన్ని జయిస్తారు. లోకమును జయించిన విజయము మన యొక్క విశ్వాసమే. కనుక, అందరం విజేతలమేనని దీని భావం. జాన్, దీన్ని లోతుగా ఆలోచేస్తే, ఏడు సంఘాల్లోని ప్రజలకు ఇవ్వబడిన రకరకాల దీవెనలను గమనిస్తే ఇవి క్రైస్తవులకందరికీ వర్తిస్తాయని. గ్రహిస్తాం. ఉదాహరణకు, ఒక సంఘం రెండవ మరణానికి గురికాదనే సంగతి ప్రకటన గ్రంథంలో వ్రాయబడింది. అనగా, క్రైస్తవులెవ్వరూ రెండవ మరణాన్ని అనగా నిత్య మరణాన్ని అనుభవింపరు. కనుక, ముందే చెప్పినట్లు, విజేతలు, అనగా దేవుని వలన పుట్టిన వారు. అనగా క్రైస్తవులందరు.

**ఆంకర్ బర్గ్:** నిజమే. ఎడ్. స్ముర్ణ గురించి మీరు వివరించాలి. మీకు శ్రమలు కలుగునని ప్రభువన్నాడు. శోదింపబడేలా అపవాది మీలో కొందరిని చెరలో వేయిస్తాడన్నాడు. ఔనా? చూశారా? పదిదినములు శ్రమలు కలుగుతాయనే వాక్యంతో, ఆరోగ్యం ఐశ్వర్యాలు లభిస్తాయనే సువార్త వేళ్ళలో పడి కొట్టుకుపోతున్నట్లు అనిపిస్తున్నది. తర్వాత నమ్మకముగా ఉండుము. కొందరు మరణిస్తారు అన్నాడు. ఔనా? ఐతే, దీన్ని కూడా కాలక్రమంలో మరచిపోయాము. ఐతే గత సంవత్సరం లేక కొంత కాలం క్రితందాకా, ఎందరు చనిపోయారని మీరన్నారు.

**హిండ్సన్:** ఒక తరం తరువాత, యోహానుకు వ్యక్తిగత శిష్యుడు పోలీకర్ప్, యేసును విశ్వసించడం మాననని తిరస్కరించినందున స్ముర్ణలో కాల్చిచంపబడటం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. ఇరవైయ్యవ శతాబ్దపు ప్రారంభ దినాల వరకు, నేడు ఇజ్మీర్ అనబడుతున్న స్ముర్ణలో 20 వేల క్రైస్తవులు హతసాక్షులయ్యారు. నేడు ప్రపంచ

వ్యాప్తంగా క్రైస్తవులు హింసలకు గురవుతున్నారని మనము గుర్తించుకోవాలి. ముఖ్యంగా అమెరికాలో ఉన్న మనమందరము, సంఘం హింసించబడుతున్న సంగతిని, ప్రపంచ వ్యాప్తంగా పలువురు క్రైస్తవులు యేసు క్రీస్తు నందలి విశ్వాసంలో యేసు క్రీస్తునందలి విశ్వాసంలో బలంగా నిలిచి ఉన్నారని గుర్తించుకోవాలి. యేసు చెప్పాడు, మనుష్యుల ఎదుట నన్ను ఒప్పుకొను వానిని నా తండ్రి ఎదుట నేను ఒప్పుకొందునన్నాడు. మనుష్యుల ఎదుట ఎవడు నన్ను ఎరుగననునో వానిని తండ్రి ఎదుట ఎరుగనందును. విశ్వాసి యేసుకోసం మరణానికైనా సిద్ధమే.

**ఆంకర్ బర్గ్:** మంచిది. మార్క్ మీరు చాలా పెద్ద సంఘానికి పాస్టరు. దీన్ని విన్నప్పుడు మీకేమనిపిస్తున్నది? ప్రపంచ వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని చూస్తున్న ప్రజలకు మీ అభిప్రాయం చెప్పండి. ఈ సంఘాల్లో జరుగుతున్నాయని యేసు క్రీస్తు చెప్పిన కొన్ని పాపపుకార్యాలువీరి సంఘాలలో జరుగుతున్నాయేమో? ఇప్పుడు మీరేం చెయ్యాలి? మీరొక పాస్టరుగా వీరికిచ్చే సలహా ఏమిటి?

**హిట్చ్ కాక్:** చూడండి, ఏడు సంఘాలకు వ్రాసిన పత్రికలలో, నీ క్రియలను నేనెరుగుదును, అనే మాట పదే పదే వాడ బడటం గమనించగలము. కనుక యేసుకు మన సంఘాలలో ఏం జరుగుతున్నదో తెలుసుననే సంగతిని గ్రహించాలి. ఏడు దీప స్తంభాల మధ్య నున్న వ్యక్తి మన ప్రభువే. ఆయన మధ్యనున్నాడు. ఆయనకు ఏం జరుగుతున్నదో తెలుసు. పెర్గెములోని సంఘంతో నీవు ఎక్కడ కాపురమున్నావనే సంగతి నాకు తెలుసునన్నాడు. కనుక మనమెక్కడ ఉన్నామో, ఏంచేస్తున్నామో యేసుకు తెలుసు. ఆయన్ను మోసగించలేము. ముఖ్యంగా ఈ సంగతిని మనం తెలుసుకోవాలి.

ప్రభువు సంఘాలకు వ్రాసిన ఈ సంగతులను, మనం చేస్తున్న పనులలో మంచి పని ఆయన మెచ్చుకున్న వాటిని గురించి మనం తెలుసుకోవాలి. వాటిని మనకు మాదిరిగా వాటిని అనుకరిస్తూ జీవించాలి.

ఐతే, ఈ ఏడు సంఘాలకు పత్రికలలో ప్రభువు బలమైన హెచ్చరిక నిచ్చాడు. ఆ హెచ్చరికలను మనం సంఘాలలో జాగ్రత్తగా పాటించాలి. ఆ చెడు కార్యల్ని ఆది సంఘంలోనే చేస్తున్నట్లయితే, నేడు మన సంఘాల్లో ఇది జరుగుతున్నాయనడం వాస్తవమే కదా? మనం ఆత్మ పరిశీలన చేసుకుని, ప్రభువు వద్దకు రావాలి. ఇలాంటి సంఘాలు పశ్చాత్తాపపడి ఆ పనుల్ని మానుకోవాలని యేసు పిలుస్తున్నాడు. కనుక పాస్టర్లముగా, సంఘనాయకులముగా మనం దీన్ని తేలికగా తీసుకోక భక్తిగా జీవించాలి.

**అంకర్ బర్గ్:** ఔను సర్వోన్నతుడగు దేవుడు మనతో ఇలా చెబుతున్నాడు "మీరు చేస్తున్న కొన్ని పనులు నాకు నచ్చుతాయి. ఐతే మీరు చేసే పాపాలకు నేను తప్పక శిక్ష విదిస్తానని" చెబుతున్నాడు. ఔనా?

వచ్చే వారం, మనం మళ్ళీ ఈ సంఘాల పరిస్థితిని పరిశీలిద్దాం. తర్వాత, భవిష్యత్తును గురించి యేసు, యోహానుకు చెప్పిన అంశాలను గమనిద్దాం. సరేనా? అది చాలా ముఖ్యమైన కార్యక్రమం. వచ్చే వారం కలుద్దాం.

*****

**మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని చూసేందుకు ఉచిత John Ankerberg Show App చెసుకొండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**


ద జాన్ అంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ **8977**

చట్టనూగా, **TN 37414** అమెరికా.

మా వెబ్ సైట్: **JAshow.org**